# UNIT IX

## Lesson 49

### ఆమె వచ్చి ఉంటుంది

### SHE WOULD HAVE COME

| | | |
|---|---|---|
| లత | : కమలా! ఇప్పుడు విమల నిద్రపోతూ ఉంటుందా? | Kamala! Will Vimala be sleeping now? |
| కమల | : నిద్రపోతూ ఉండదు. రేపటినించి వాళ్ళకు పరీక్షలు, చదువుతూ ఉంటుంది. | She won't be sleeping. She has examinations from tomorrow. She will be studying. |
| లత | : నేను విమలతో మాట్లాడాలి. వాళ్ళ చెల్లెలు గుంటూరు నించి ఇవ్వాళ వస్తానన్నది. వచ్చి ఉంటుందా? | I have to talk to Vimala. Her sister told that she would come today from Guntur. Would she have come? |
| కమల | : వచ్చి ఉండదు. ఇవ్వాళ గుంటూరులో పాటకచేరి ఉన్నది. వాళ్ళ చెల్లెలికి సంగీతం అంటే యిష్టం. | She would not have come. There is a music concert at Guntur. Her sister likes music. |

లత : శాస్త్రీయ సంగీతం యిష్టమా? లలిత సంగీతం యిష్టమా?

What does she like? Classical music or light music?

కమల : రెండూ యిష్టమే! శాస్త్రీయ సంగీతం బాగా యిష్టం.

She likes both. She likes classical music better.

లత : ఆమె బాగా పాడుతుందా?

Does she sing well?

కమల : వీణ బాగా వాయిస్తుంది. విమల గూడా వీణ వాయిస్తుంది. వాళ్ళ నాన్నగారు రెండు రోజుల క్రితమే వాళ్ళిద్దరికీ చెరి ఒక వీణ కొని యిచ్చారు.

She plays on Veena well. Vimala also plays Veena well. Her father bought two Veenas for both of them two days ago.

లత : అలాగా! మరి నేను వెళ్ళి వస్తాను.

I see! I shall go then.

కమల : సరే!

Okay.

***

సుబ్బారావు : శర్మగారూ! ఈ వీధిలో మా అమ్మాయి వాళ్ళ ఇల్లుంది. మా అల్లుడు రేపు ఢిల్లీ వెళ్తున్నాడు. అతనితో మా అబ్బాయి గూడా వెళ్తున్నాడు. ఇంటి దగ్గర ఎన్ని గంటలకు బయల్దేర్తాడో కనుక్కుని వద్దాం. రాండి.

Mr. Sarma! My daughter's house is in this street. My Son-in-law is going to Delhi tomorrow. My son is also going with him. Let's go and find out at what time he is leaving home.

శర్మ : మీరు వెళ్ళిరండి. నేను మెల్లగా వెళ్తూ వుంటాను. ఇటువైపు వెళ్ళవచ్చా?

You go. I will be going slowly. May I go this away?

| | | |
|---|---|---|
| సుబ్బారావు : | అటు వెళ్ళకూడదు. అది వన్‌వే ట్రాఫిక్. | You should not go that side. That is one way traffic. |
| శర్మ : | అలాగా! | I see! |
| సుబ్బారావు : | అందుకే చెప్తున్నాను. ఇద్దరం కలిసి వెళ్దాంరండి. | That is why I suggest that both of us can go together. Come on! |
| శర్మ : | నా చెప్పులు తెగాయి. ఇంతలో వాటిని కుట్టటానికి యిక్కడ యిస్తాను. మీరు చూసి రండి. ఎక్కువ ఆలస్యం చెయ్యవద్దు. | My chappals are torn. In the meantime I shall give them here for mending. You call on him and come. Don't delay much. |
| సుబ్బారావు : | పదండి. ముందు మీ పని అయిన తర్వాత ఇద్దరం కలిసే వెళ్దాం. | Come on! Let's go after attending to your work. |
| శర్మ : | ఢిల్లీకి ఇద్దరూ ఒకే పని మీద వెళ్తున్నారా? | Are they going to Delhi on the same work? |
| సుబ్బారావు : | లేదు. అల్లుడి పని వేరు మా అబ్బాయి పని వేరు. ఇదుగో ఇదే ఇల్లు. అమ్మా! లతా! మీ ఆయన ప్రయాణం ఎన్ని గంటలకు? | Son-in-law's work is different; my son's work is different. This is the house. Lata! At what time is your husband leaving? |
| లత : | రైలు రాత్రి 8.30కు నాన్నగారూ! ఇంటి దగ్గర ఏడింటికి బయల్దేర్తారు అనుకుంటున్నాను. తమ్ముణ్ణి ఇక్కడికే రమ్మనండి. ఇద్దరూ కలిసే వెళ్తారు. | The train is at 8.30P.M., father! I presume he will leave home at 7 O'clock. Ask brother to come here itself. Both will go together from here. |

## DRILLS

### a. Build-up drill

ఇచ్చారు.
కొనిచ్చారు.
వీణ కొనిచ్చారు.
ఒక వీణ కొనిచ్చారు.
చెరి ఒక వీణ కొనిచ్చారు.
ఇద్దరికీ చెరి ఒక వీణ కొనిచ్చారు.
వాళ్ళిద్దరికీ చెరి ఒక వీణ కొనిచ్చారు.
రెండు రోజుల క్రితం వాళ్ళిద్దరికీ చెరి ఒక వీణ కొనిచ్చారు.
నాన్నగారు రెండు రోజుల క్రితం వాళ్ళిద్దరికీ చెరి ఒక వీణ కొనిచ్చారు.
వాళ్ళ నాన్నగారు రెండు రోజుల క్రితం వాళ్ళిద్దరికీ చెరి ఒక వీణ కొనిచ్చారు.

### b. Substitution drill

**Model (i)** పద్మ యిప్పుడు అన్నం తింటూ ఉండదు.
పాఠం–చదువు
పద్మ యిప్పుడు పాఠం చదువుతూ ఉండదు.
పూలు–కొయ్యి
తలుపు–తెరుచ్
పాట–పాడు
పుస్తకం–కొను

**Model (ii)**
సరోజ వచ్చి ఉంటుందా? వచ్చి ఉండదా?
వెళ్ళు
సరోజ వెళ్ళి ఉంటుందా? వెళ్ళి ఉండదా?
అడుగు
పాడు
రాయి

**Model (iii)**
నాకు చపాతీలు అంటే యిష్టం.
హరి
హరికి చపాతీలు అంటే యిష్టం.
నువ్వు
మనం
మీ చెల్లెలు

### c. Response drill

**Model (i)** శర్మ అన్నం తింటూ ఉంటాడా? (కాఫీ–తాగు)
శర్మ అన్నం తింటూ ఉండడు. కాఫీ తాగుతూ ఉంటాడు.

1. గోపి రవితో మాట్లాడుతూ ఉంటాడా? (శర్మతో–ఆడు)
2. సరళ పాఠం రాస్తూ ఉంటుందా? (ఉత్తరం–చదువు)
3. మనం రేపు పది గంటలకు ప్రయాణం చేస్తూ ఉంటామా? (స్టేషనుకు–వెళ్ళు)

**Model (ii)**

కమల నిన్న వచ్చి వుంటుందా? (మొన్న)
కమల నిన్న వచ్చి వుండదు. మొన్న వచ్చి వుంటుంది.
1. సరళా రమా యిప్పుడు బయల్దేరి వుంటారా? (నిన్న)
2. సుబ్బారావు పాఠం చదివి వుంటాడా? (ఉత్తరం)
3. రవి పాసు అయి వుంటాడా? (శర్మ)

**Model (iii)**

శర్మను అన్నం తినవద్దు అని చెప్పు.
పాలు–తాగు
శర్మను పాలు తాగవద్దు అని చెప్పు.
తలుపు–వెయ్యి
సినిమా–చూడు
ఇంటికి–వెళ్ళు
చదరంగం–ఆడు

**d. Transformation drill**

**Model (i)**

శర్మ వస్తూ వుంటాడు.
శర్మ వస్తూ వుండడు.
1. రమ పూలు కోస్తూ వుంటుంది.
2. మీరు పళ్ళు తింటూ వుంటారు.
3. వాళ్ళు ఆలోచిస్తూ వుంటారు.
4. మనం బయల్దేరుతూ వుంటాం.

**Model (ii)**

కమల పాటలు పాడి వుంటుంది.
కమల పాటలు పాడి వుండదు.
1. సరళ వీణ వాయించి వుంటుంది.
2. పాప ఏడ్చి వుంటుంది.
3. సుబ్బారావు మూలుగుతూ పడుకొనివుంటాడు.
4. సుభద్ర అన్నం వడ్డించి వుంటుంది.

## EXERCISES

**a.** Answer the following questions based on the text of the lesson.

1. కమల ఏం చేస్తూ వుంటుంది?
2. కమల చెల్లెలు గుంటూరునించి ఎందుకు వచ్చి ఉండదు?
3. కమల చెల్లెలికి శాస్త్రీయ సంగీతం యిష్టమా? లలిత సంగీతం యిష్టమా?
4. రమ వాళ్ళ నాన్నగారు ఎన్ని వీణలు కొన్నారు?
5. సుబ్బారావు ఎక్కడికి వెళ్దాం అంటున్నారు?
6. ఇంతలో శర్మ ఏం చేస్తాడు?

**b.** Answer the following questions as shown in the model.

**Model (i)**

నేను లోపలికి రానా?
నువ్వు లోపలికి రావద్దు.
1. బయటికి వెళ్ళనా?
2. మేం ఈ కాఫీ తాగమా?
3. మనం శర్మ దగ్గరికి వెళ్దామా?
4. మనం ఆ కొండ ఎక్కుదామా?

**c.** Answer the following questions in two ways as shown in the model.

**Model (i)** శర్మకు పాలు యిష్టమా? కాఫీ యిష్టమా?(పాలు)

(i) శర్మకు పాలు యిష్టం.

(ii) శర్మకు పాలు అంటే యిష్టం.

1. సరళకు సినిమాలు యిష్టమా? నాటకాలు యిష్టమా?(సినిమాలు)
2. పద్మకు శాస్త్రీయ సంగీతం యిష్టమా? లలిత సంగీతం యిష్టమా?(శాస్త్రీయ సంగీతం)
3. మీకు బస్సు ప్రయాణం యిష్టమా? రైలు ప్రయాణం యిష్టమా?(బస్సు ప్రయాణం)
4. మీకు ఆటలు యిష్టమా? పాటలు యిష్టమా?(ఆటలు)

**Model (ii)** శర్మ అన్నం తిని ఉంటాడా? (కాఫీ-తాగు)

శర్మ అన్నం తిని వుండడు. కాఫీ తాగి వుంటాడు.

1. పద్మ వీణ వాయించి వుంటుందా? (పాటలు-పాడు)
2. రవి కలం కొని వుంటాడా? (పుస్తకం-తీసుకో)
3. వాళ్ళు పాఠం చదివివుంటారా? (ఉత్తరం-రాయి)

**d.** Change the following sentences into negative.

1. శర్మ నిద్రపోతూ వుంటాడు.
2. రమ వీణ వాయిస్తూ వుంటుంది.
3. మేం అన్నం తింటూ వుంటాం.
4. నువ్వు పాఠం చదివి వుంటావు.

## VOCABULARY

| | |
|---|---|
| పాటకచేరి | music concert |
| ఇష్టం | willingness |
| శాస్త్రీయ సంగీతం | classical music |
| లలిత సంగీతం | light music |
| వాయించు | play on a musical instrument(v) |
| చెరి | each |
| తెగు | cut (v. intr) |
| కుట్టు | stich (v) |
| వేరు | different |

## GRAMMAR NOTES

**49.1.** In this lesson the use of the adverbial participles with the forms of the verb ఉండు *uMḍu* is shown.

(i) Past adverbial participle (45.1) + ఉండు *uMḍu* form

| | | |
|---|---|---|
| చదివి ఉంటాడు | *cadivi uMṭāḍu* | 'He will/would have read.' |
| చదివి ఉండడు. | *cadivi uMḍaḍu* | 'He will/would not have read.' |

(ii) Present adverbial participle (31.2) + ఉండు *uMḍu* form

చదువుతూ ఉంటాడు *caduvutū uMṭāḍu* 'He will/would be reading.'
చదువుతూ ఉండడు *caduvutū uMḍaḍu* 'He will/would not be reading.'

In addition to express future continuous (చదువుతూ ఉంటాడు *caduvutū uMṭāḍu* 33.8.) and future perfect (చదివి ఉంటాడు *cadivi uMṭāḍu*), these forms also express some element uncertainty.

**49.2.** Imperative negative$_2$ is also introduced in this lesson. వద్దు *vaddu* is added to the infinitive (29.1) to form imperative negative$_2$.

Imperative negative$_2$ = Infiinitve + వద్దు *vaddu*
మాట్లాడ + వద్దు *māṭlāḍa+vaddu* 'Don't speak.'
*రా + వద్దు **rā+vaddu* 'Don't come.'

*రా *rā* is the infinitive form of the base రా *rā* రా + అ = రా *rā + a = rā* (29.1; 3.13.1).

Imperative negative$_2$ forms are normally used to express a suggestion or request where as the imperative negative$_1$ forms (8.1) are used to express all the aspects of the imperative such as command, order, request, suggestion etc.

తినకు! *tinaku! (8.1)* 'Don't eat!'
తినవద్దు. *tinavaddu.* 'I suggest/request you not to eat.'

**49.3.** Notice the optional use of అంటే *aMṭē* in sentences like:

నాకు సంగీతం అంటే ఇష్టం. *nāku saMgītaM aMṭē iṣṭaM.* 'I like music.'
నాకు సంగీతం ఇష్టం. *nāku saMgītaM iṣṭaM.* 'I like music.'

In these sentences the subject takes dative case suffix. (Recall the function of the dative case suffix expressing possession of feelings. desires. habits etc. (17.8.).

**49.4.** చెరి *ceri* denotes distribution among two persons.

ఆయన వాళ్ళిద్దరికీ చెరి నాలుగు పుస్తకాలు ఇచ్చారు.
*āyana vāḷḷiddarikī ceri nālugu pustakālu iccǣru.*
'He gave both of them four books each.'